## జిల్లాలో 30,30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు:డీఎస్పీ



**నారాయణపేట ప్రతినిధి, మార్చి 01 ప్రభాతవార్త :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఈనెల రోజులు (మార్చి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని డీఎస్పీ ఎన్. లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కావున దీని ప్రకారం పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని డీఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని డీఎస్పీ తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు.

## క్షేత్రస్థాయిలో పరిశీలించాలి : తాసిల్దార్ వెల్లడి



**ఆత్మకూర్ మార్చి 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ధరణి దరఖా స్తుల పరిశీలనకు సంబంధించి అధికారులు గ్రామస్థాయిలో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేయాలని ఆత్మకూర్ తాసిల్దార్ రాజు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాల యంలో జరిగిన దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి డిప్యూటి తాసిల్దార్ ఆర్ఐ తదితరులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ధరణి దరఖాస్తులను నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా కిందిస్థాయి అధికారులు చొరవ చూపాలని ఈ నెల తొమ్మిదవ తేది లోపుగా క్షేత్రస్థాయికి వెళ్లి గ్రామాలలో పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతానికి ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 52 దరఖాస్తులు తాసిల్దార్ కార్యాలయంలో పెండింగులో ఉన్నాయని ప్రభుత్వం నిర్దేశించినటువంటి సమయంలో లబ్దిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయమ్మ తదితరతో పాటుగా తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూర్ మార్చి1 ప్రభాతవార్త:** తాలూకా కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నటువంటి మెడికల్ ఆఫీసర్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి సమాఖ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.రాఘవ ఉపాధ్యక్షులు మహేందర్లు డిమాండుచేశారు. ఈ మేరకు వారు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నటువంటి మెడికల్ ఆఫీసర్ రాత్రి పూట పేషంట్లను నిర్లక్ష్యం చేయడమే కాకుండా విందులు వినోదాలు చేస్తున్నాడని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు. గతంలో పలుమార్లు ఉన్నతధికారులకు ఫిర్యాదు చేశామని అయినా కూడా స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు రోగుల సంఖ్య పెరగాలంటే ప్రభుత్వ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించాలి



**ఆత్మకూర్ మార్చి 1 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొనసాగుతున్న అంగన్‌వా డి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని విధిగా అందించాలని ఆత్మకూర్ మున్సిపల్ కమి షనర్ నాగరాజు అంగన్‌వాడీ ఆయాలను ఆదేశించారు. శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని 3,9 వార్డులలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటవ తేది నుండి వారం పాటు కొనసాగ నున్న అంగన్‌వాడి వారోత్సవాలు పురస్కరించుకుని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలు నిర్వహిస్తు్న్నట్లుగా ఆయన అన్నారు. పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి సీమంతం నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## జాతరలో భక్తులు అప్రమత్తంగా ఉండాలి:ఎస్సై

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 01 ప్రభాతవార్త :** కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలేపల్లి ఎల్లమ్మ తల్లి జాతర సందర్బంగా పోలీస్ కళా బృందం జాతరలో ముందస్తు దొంగతనాలు జరగకుండా, భక్తులు అప్రమత్తంగా ఉండాలని,తమవిలువైన వస్తువులు,సెల్‌ఫోన్లు, బంగారు ఆభరణాలు, పర్సులు, బ్యాగులు మొదలైన వస్తువులు దొంగతనా లు కాకుండా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోస్గి ఎస్సై శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ జాతర



కొచ్చిన భక్తులు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు నేరాలు, దొంగతనాలు జరగకుండా జాగ్రత్త పడాలని తమ విలువైన వస్తువులను జాగ్రత్త గా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే జాతరలో చిన్నపిల్లలు, పెద్దవారు తప్పిపో కుండా జాగ్రత్తగా చూసుకోవాలని అలాగే ఎవరైనా జాతరలో అనుమానాస్పదంగా ఉంటే జాతరలో ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్‌లో లేదా డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై కుర్మయ్య, కళాబృందం సభ్యులు సురేందర్‌గౌడ్, శేఖర్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## తాటికుంటలో శివపార్వతుల కళ్యాణోత్సవం



**మల్దకల్ మార్చి 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో శుక్రవారం శివ స్వాములు శివపార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. గ్రామంలో శివ స్వాములు కలిసి శివపార్వతుల కళ్యాణొత్సవాన్ని గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరుగగా ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,టిఆర్ఎస్ నాయకుడు రామచంద్ర రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి హాజరై కళ్యాణ ఉత్సవాన్ని జరిపించారు.మూడు సంవత్సరాల నుండి గ్రామంలో శివపార్వతుల కాళ్యాణం జరిపించడం జరుగుతుంది.అనంతరం భక్తాదులకు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.అనంతరం సాయంకాలం నంది కోళ్ల సేవ పురవీధుల గుండా గుడి పల్లకి సేవా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో



**వీపనగండ్ల మార్చి 1 ప్రభాతవార్త :** జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి యాదయ్య వీపనగండ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం నాడు ఆకస్మిక తనిఖీ చేయడం ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న పనులపై ఆయన ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులపై సిసి రోడ్ల నిర్మాణాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం మొట్టమొదటగా వీపనగండ్లకొచ్చిన ఆయనకు వీపనగండ్ల ఎంపీడీవో సిబ్బంది శాలువా కప్పి స్వాగతం పలికారు అనంతరం వారితో సమావేశమై వివిధ అంశాలను గూర్చి తెలుసుకున్నట్లు తెలిసింది ఇట్టి కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావుతో పాటు పి.ఆర్.ఏ ఈ మెహర్ తేజ కార్యలయపు పర్యవేక్షకులు రవి నారాయణ ఉపాధి హామీ ఎ.పి.ఓ శేఖర్ గౌడ్ కార్యలయపు సిబ్బంది శ్రీకాంత్ ఎండి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో జీరో
## కరెంటు బిల్ ప్రారంభం



**వనపర్తి టౌన్ మార్చి 1 ప్రభాతవార్త :** వన పర్తిలో గృహ జ్యోతి కార్యక్రమం ప్రారంభ మైంది. వనప ర్తిలోని 33వ వార్డులో, జీరో కరెంటు బిల్లు టిఎస్ఎస్పిడిసిఎల్ లైన్ మెన్ సుదర్శన్ రెడ్డి మీటర్ రీడింగ్ తీశారు. వన పర్తి పట్టణానికి చెందిన బాలకృష్ణకు విద్యుత్ గృహ మీటర్ నంబర్ 1543 రీడింగ్ స్కాన్ చేశారు. గృహ జ్యోతి ఉచిత కరెంటు బిల్ లో 45 యూనిట్లు ఉంది.బిల్లులో జీరో ఉం ది. వనపర్తిలో జీరో కరెంటు బిల్ అమల్లోకి వచ్చింది.వనపర్తి జిల్లాలో విద్యుత్ సరఫరా బాగుందని విద్యుత్ ఎస్ఈ నారేందర్ చెప్పారు.స మస్య ఉంటే తెలుపాలని వారు ప్రజలను కోరారు.

# ఇటిక్యాలలో ధరణి దరఖాస్తుల పరిశీలన..

### మండలంలో 149 ధరణి దరఖాస్తుల పెండింగ్

**ఇటిక్యాల మార్చి 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ ద్వారా రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటుండగా సమస్యల పరిష్కరం కోసం మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నారు. గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న రైతులకు భూ సమస్యలు 3 సంవత్సరాలుగా పరిష్కారం కాకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెండింగులో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి రైతులకు మేలు చేసేందుకు మార్చి 1వ తేది శుక్రవారం నుండి 9వ తేది వరకు జిల్లా కలెక్టర్ ఆర్డిఓ తాహసిల్దార్ లాగిన్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాలు జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇటిక్యాల తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నరేందర్ , సీనియర్ అసిస్టెంటన అజిత్ ఆర్ఐ భీమ్ సేన్ రావు, జునియర్ అసిస్టెంట్లు రికార్డు అసిస్టెంట్ల ఆధ్వర్యంలో గతంలో చేసుకున్న ధరణి దరఖాస్తులను పరిశీలించారు. ఇటిక్యాల మండలంలో వివిధ రకాల సమస్యల కొరకు ధరణి పోర్టల్‌లో రైతులు దరఖాస్తులు చేసుకోగా మొత్తం 149 దరఖాస్తులు ఉన్నట్లు తాహసిల్దార్ నరేందర్ తెలిపారు.



ఇటిక్యాల తాహసిల్దార్ కార్యాలయంలో
ధరణి దరఖాస్తుల పరిశీలన చేస్తున్న తాహసిల్దార్ నరేందర్

ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కారం కొరకు తాహసిల్దార్ పరిధిలో 36 ఆర్డిఓ పరిధిలో 40 దరఖాస్తులు కలెక్టర్ పరిధిలో 76 దరఖాస్తులు పరిష్కరమయ్యే అవకాశం ఉందని తాహసిల్దారు వివరించారు. ఇటిక్యాల మండలంలోని 10 రెవెన్యూ గ్రామాలలో ధరణి పోర్టల్‌లో రైతులు వివిధ భూ సమస్యల పరిష్కరం కొరకు దరఖాస్తులు చేసుకోగా చగాపురంలో 27, గోపాల్‌దిన్నె, 2.ఇటిక్యాలలో 67. మొగలి రావాల్ చెరువులో 3 మునగాలలో 13. పెద్దదిన్నెలో 11. సాతర్లలో 8. షాబాద్‌లో 8.ఉదండదాపురంలో 8. వావిలాల గ్రామంలో 2 మొత్తం 109 ధరణి దరఖాస్తులు ఉన్నట్లు తాహసిల్దార్ నరేందర్ తెలిపారు. ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నిర్దేశించిన సమయంలోగా ధరణి పెండింగు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఆర్డిఓ కార్యాలయానికి పంపనున్నట్లు తాహసిల్దారన లాగిన్‌లో పరిష్కరమయ్యే భూ సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను కూడా రైతులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి దరఖాస్తులను తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశాల మేరకు ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేస్తామని తాహసిల్దార్ నరేందర్ తెలిపారు.

# దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..

### - అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



వాసవిమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

**దేవరకద్ర,ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్బంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితరపూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన..**

దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని పార్టీలు సహకరించాలి



**గద్వాల ప్రతినిధి, మార్చి 1 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికలు సజావుగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో స్థానిక సంస్థల ఉప ఎన్నికలపై రాజకీయ పార్టీ ప్రతి నిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఉప ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు. కేంద్రం షెడ్యూల్ ప్రకారం మార్చి 4వ తేదిన నోటిఫికేషన్ విడుదల అవుతుందని మార్చి 11న నామినేషన్‌లకు తుది గడువు , మార్చి 12న నామినేషన్ ల ఉపసంహరణకు తుది గడువు, మార్చి 28 ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు, ఏప్రిల్ 4 తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆయన తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ఓటర్లకు పోలింగ్ స్టేషన్ గద్వాల్ జెడ్పీమీటింగు హాల్ నందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ప్రతినిధులు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ఇందులో ఓటర్లుగా ఉంటారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా నైతే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందో అదే విధంగా ప్రవర్తన నియమావళి స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సి సెక్షన్ సూపరింటెండెంట్ నరేశ్, గద్వాల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సురేశ్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంపై తల్లులకు అవగాహన సమావేశం..

### ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ



**వీపనగండ్ల, మార్చి 1,ప్రభాతవార్త :** అంగన్వాడి సెంటర్లలో అందించే పోషకాహారంపై తల్లులకు అవగాహన సమావేశం శుక్రవారం నాడు సంగినేనిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ భూజల లక్ష్మీ నారాయణమ్మ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు ఆ గ్రామ ప్రత్యేక అధికారి మరియు ప్రధానోపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరయ్యారు అంతకన్నా ముందుగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వము ఐసిడిఎస్ అధికారులు పిల్లలకు అంగన్వాడి సెంటర్ల ద్వారా పోషక ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అయితే అట్టి ఆహారాన్ని ఇండ్ల దగ్గరికి తీసుకుపోయిన తర్వాత తల్లిదండ్రులు వాటిని పిల్లలకు తినిపించడం లేదని సమాచారం తెలుస్తుందని ఆయన అన్నారు.అలాంటప్పుడు పిల్లలు ఆరోగ్యంగా పెరగకుండా వారిలో శక్తి సామర్థ్యాలు తగ్గడం జరుగుతుందని దానితో పిల్లలలో పెరుగుదల తగ్గడం అనారోగ్యాలకు గురికావడం లాంటి రోగాలు సంభవిస్తాయని ఆయన ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన తల్లుల సమావేశంలో వారికి తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న బాలామృతాన్ని క్రమం తప్పకుండా పిల్లలకు తినిపించినప్పుడే వారిలో పెరుగుదల ఉంటుందని వివిధ రకాలైనటువంటి రోగాలు వారి దరికి చేరకుండా ఉంటాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమం వీపనగండ్ల తూముకుంట సంగినేనిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసినట్లు లక్ష్మీనారాయణమ్మ తెలిపారు.ఇందులో అధికారులతో పాటు పిల్లల తల్లులు కూడా పాల్గొన్నట్లు ఆమె తెలిపారు.

# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం..



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 01 ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ సేవా భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం లయన్ రామ్‌రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో లయన్ బి. అంబదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రక్ట్ ఛైర్‌పర్సన్ సహకారంతో నేటితో ఎనిమిదవ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. సర్వేంద్రియానాం నయనం ప్రధానం చూపులేని వారికి, కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ద్వారా కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరం ఇప్పటివరకు సుమారు 350మందికి మక్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపును ప్రసాదించిన ఘనత లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమాకు దక్కింది. నేటి శిబిరంలో 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 53 మందికి కంటి పొరలు సమస్యలు ఉన్నట్లుగా గుర్తించి వారికి కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా రామ్‌రెడ్డి లయన్ ఆసుపత్రికి ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది. కార్యక్రమంలో లయన్ సభ్యులు సెక్రటరీ వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, రీజియన్ ఛైర్మన్ రమేష్‌రావు, లయన్ బి. చంద్రకాంత్‌గౌడ్, జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్విరాజ్, లయన్ సత్యాంజనేయులు, కట్టా వెంకటేష్, లైన్ టీ రాకేష్ పాల్గొన్నారు.

# అయోధ్య సందర్శనకు వెళుతున్నా భక్తులను
# సాగనంపడానికి వెళ్లిన జిల్లా అధ్యక్షులు డి నారాయణ..



**వనపర్తి టౌన్ మార్చి 1 ప్రభాతవార్త :** 500 ఏళ్ల తర్వాత విశ్వ నాయకుడు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నిర్మాణమై జనవరి 22వ తేదీన ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రాణ ప్రతిష్ట జరుపుకున్న అయోధ్యలోని బాలరాముడి, సందర్శనానికి వనపర్తి జిల్లా నుండి రెండవ విడత ప్రత్యేక ఆస్తా రైలులో బయలుదేరుతున్న రామ భక్తులను సాధారంగా సాగనంపడానికి స్వయంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌కు రావడం జరిగింది.ఈ సందర్బంగా అయోధ్య బలరాముడి దర్శనానికి వేళుతు న్న రామ భక్తులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లా డుతూ ఎన్నో దశాబ్దాల నిరీక్షణ అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవతో ప్రపంచ మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడికి అయోధ్యలో నిర్మితమైన భవ్య రామ మందిర నిర్మాణానికి దేశంలో ప్రతి కుటుంబాన్ని మమేకం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా ప్రాణ ప్రతిష్ట జరుపుకున్న బలరాముడి అయోధ్య దేవాలయాన్ని ప్రతి కుటుంబం దర్శించేవిధంగా ఆస్థా రైలులో ప్రత్యేక సదుపాయం కల్పించడం జరిగిందని దర్శనానికి వెళుతున్న రామ భక్తులందరూ దేశ సమగ్రత, జాతీయ భావం పెంపొందించడానికి మామేకమై ఉండాలని దేశ సంస్కృతిని పునరుద్ధరించడానికి కారణజన్మ సంభూతుడైనా ప్రధాని నరేంద్ర మోడీ అందరూ అండగా నిలబడాలని అందరు కూడా క్షేమంగా వెళ్లి దర్శనం చేసుకొని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, జిల్లా సోషల్ మీడియా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బల్లుపల్లిలో లా భర్తీ సంపర్క్ అభియాన్



**దేవరకద్ర,మార్చి 01 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బల్లుస పల్లిలో శుక్రవారం బల్లుపల్లిలో బిజెపి లా భర్తీసంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించింది.దేవరకద్ర బిజెపి నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్బంగా గ్రామంలో గడపగడపకు తిరిగి కేంద్రపథకాల ద్వారా లబ్దిపొందిన ప్రజలను కలసి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం గురించి వివరిస్తూ కేంద్ర పథకాలను గ్రామస్థులకు వివరించడం జరిగింది.లబ్ది పొందిన వారు ఈ నెంబరుకు 9638002024కు మిస్‌కాల్ ఇవ్వాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుండి మంచి స్పందన లబించింది.ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు దేవన్నసాగర్,రాచాలరాజు, పుట్టరవి,వంశీధర్,సత్యనారాయణ,కృష ్ణరాజు,నట్టలి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ
## చేసినఫ్లయింగ్ సిట్టింగ్ స్క్వాడ్ బృందం

**మల్దకల్ మార్చి1 ప్రభాతవార్త:**మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేసి పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా మొదటిసంవత్సరం ఆంగ్లభాష పరీక్ష జరిగినట్లు ఇందుకుగాను 115మంది విద్యార్థులు కేటాయించగా 110 మంది హాజరైనట్లు 5మంది గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరిండెంట్ నరసింహులు డిపార్మెంటల్ అధికారి సత్యనారాయణ తెలిపారు.

## వివాహ వేడుకల్లో బండ్ల రాజశేఖర్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి మార్చి 1 ప్రభాతవార్త:** గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి శుక్రవారం స్థానిక స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఆలూర్ మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలంపాడు నరేందర్‌రెడ్డి, వెంకట్రాములు, నర్సింహులు, గ్రామస్తులు, వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ ఉన్నత పాఠశాల సందర్శన

**మహబూబ్‌నగర్,మార్చి01 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్‌లోని రాంనగర్ ఉన్నత పాఠశాలను సమగ్ర శిక్ష సీఎంఓ డా.బాలుయాదవ్ బైకాని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలిదేవితో పాటు మధ్యాహ్న భోజనం అమలు తీరును, రుచిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిస్తున్న ఏజెన్సీ వారిని సీఎంఒ అభినందించారు. ఇలాగే ప్రతిరోజు విద్యార్థులకు రుచికరమైన శ్రేష్టమైన భోజనాలు అందించాలని తద్వారానే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులకే చదువు బాగా వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోకారెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు..




**రేవల్లి,మార్చి1,ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో వనపర్తి జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,హైదరాబాద్ కు చెందిన సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినిలు జాతీయ సేవా పథకం యొక్క ప్రత్యేక సేవ శిబిరంలో భాగంగా శుక్రవారం ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత,ఓటు వినియోగించకపోతే కలిగే నష్టాలు మరియు వినియోగదారుల హక్కులు,బాధ్యతలు గురించి గ్రామస్థులకు అవగాహన కలగచేయటానికి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓఎస్ రాధిక ధాములూరి,సుప్తా సర్కార్ మరియు కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ గృహజ్యోతి వర్తింపు..

**ఉప్పునుంతల, మార్చి 01 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి గృహజ్యోతి పథకం కింద రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంటును సరఫరా చేస్తామని విద్యుత్ ఏఈ అమర్‌సింగ్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇప్పటికే లబ్దిదారుల జాబితాను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. 15 రోజుల నుంచి లబ్దిదారుల ఆధార్, రేషన్‌కార్డు, విద్యుత్ మీటర్ నంబర్లను సేకరించినట్లు ఆయన తెలిపారు. అర్హులుగా ఉండి ఇంకా ఎవరైనా లబ్దిదారులు మిగిలిపోతే వారు తమ ఆధార్, రేషన్‌కార్డు, విద్యుత్ మీటర్ నంబర్ తీసుకుని మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## పౌష్టిక ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు ..

**వడ్డేపల్లి విద్యాధికారి నరసింహ**



**అలంపూర్ మార్చి 1 ప్రభాతవార్త:** పౌష్టికాహారం తీసుకోవడం వలన పిల్లలు ఆరోగ్యవంతులుగా తయారవుతారని మండల విద్యాధికారి నరసింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన శాంతినగర్ పట్టణంలోని ఎమ్మార్సీ భవనం నందు ప్రభుత్వ పాఠశాలలో చదివే ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారమైన రాగిపిండి, బెల్లం అందించారు. ఈ సందర్భంగా విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉదయం పూట ఖాళీ కడుపుతో వస్తున్నారని అందుకు ప్రభుత్వం అల్పాహారంగా రాగి పిండి బెల్లం కలిపి ద్రవణంగా అందిస్తున్నారని, ఈ ద్రావణాన్ని పిల్లలు త్రాగడం వలన రక్తాభివృద్ధి జరిగి రక్తహీనత తగ్గిపోయి ఐరన్ పెరిగి ఆరోగ్యవంతులుగా తయారవుతారని తెలిపారు. రాజోలి వడ్డేపల్లి మండలాలలో మొత్తం 10 యూపిఎస్ 9 హైస్కూల్, 26 ప్రైమరీ స్కూల్ ఉండగా అందులో 6700 పై బడి విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారి అందరికి పౌష్టికాహారమైన బెల్లం రాగిపిండి అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యాసారధి రెడ్డి, కొంకల పాఠశాల జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులతో చెలగాటం ఆడుతున్న అంగన్‌వాడి అధికారులు



**గద్వాల ప్రతినిధి మార్చి 1 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీ 18వ వార్డులో ఉన్నటువంటి అంగన్‌వాడి కేంద్రం 55 లో సుమారు 15 మంది చిన్నారులు ప్రతిరోజు ఇక్కడ అక్షరభ్యాసం కోసం వస్తుంటారు. ఇక్కడ పనిచేసే టీచర్ జనవరి 28న అనారోగ్య కారణాలతో మృతి చెందారు. అప్పటి నుండి కేంద్రాన్ని సహాయకురాలే అన్ని తానై నెట్టుకుంటూ వస్తున్నారు. కాగా అయితే ఇటీవల కేంద్రానికి వచ్చిన ఐసీడీఎస్ అధికారులు ఇక్కడ టీచర్ లేకపోవడంతో ఎంబీ చర్చి సమీపంలో ఉన్నటువంటి అంగన్‌వాడి కేంద్రంలో దీన్ని కలుపనున్నట్లు చెప్పి వెళ్లారు. అయితే అక్కడికి తమ పిల్లలను పంపించేందుకు తల్లిదండ్రులు నిరాకరిస్తున్నారు. చిన్నారులు రోడ్డు దాటే సమయంలో ఏమైనా ప్రమాదాలు సంభవిస్తే ఎవరూ బాధ్యులని తాము అక్కడికి తమ పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో పంపించమంటున్నారు. దీనిపై రామ్‌నగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిదండ్రులందరూ గురువారం సమావేశమై మాటాడారు. అయితే ఇక్కడ 10 మంది గర్భిణీలు, 6 మంది బాలింతలు, 15 మంది చిన్నారులు ఇక్కడ ఉంటున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాన్ని అక్కడకు మార్చితే తాము ఎవరూ అక్కడికి తమ చిన్నారులను పంపమని జిల్లా కలెక్టర్ ను కలిసి మా ఇబ్బందులు తెలుపమని చెప్పారు. అంతేకాకుండా చిన్న పిల్లలను అపహరించుకొని పోతున్నారనే ప్రచారం జోరుగా ఉందని తల్లి దండ్రులు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

**ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్**



**అలంపూర్ మార్చి 1 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాజోలి మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దస్తగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంపత్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే అందరికి సమన్యాయం జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో కార్యకర్తలను సమన్వయ పర్చుకుని పూర్తి స్థాయిలో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజోలి జడ్పీటీసీ సుగుణమ్మ, ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామిరెడ్డి, యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు జోగుల రవి, మూగెన్న, పచ్చర్ల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ పదవి కాంగ్రెస్ నేత అయూబ్‌ఖాన్‌కు ఇవ్వాలి



**అమరచింత మార్చి 1 ప్రభాతవార్త :** ఆత్మకూ రు మార్కెట్ చైర్మన్ పదవి కాంగ్రెస్ సీనియర్ నేత ఆత్మకూరు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ అయూబ్ ఖాన్‌కు ఇవ్వాలని అమర చింత కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పో సిరి విష్ణు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అమర్ చింత మండల అధ్యక్షులు హనుమంతు నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమర చింత మండల కేం ద్రంలోని వారు మాట్లా డుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని కాపాడిన వయక్తి అని వారన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీని యర్ నాయకులుగా ఉన్న అయూబ్‌ఖాన్ కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ పదవి ఇవ్వాలని వారు కోరారు. అలాగే మక్తల్ నియోజకవర్గం ఎమ్మె ల్యే వాకిటి శ్రీహరి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ చొరవ తీసుకొని ఆయన సేవలను గుర్తించాలని వారిని కోరారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..



**ఉప్పునుంతల, మార్చి 01 ప్రభాతవార్త :** మండలంలోని రామస్వామిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్‌గా విశ్వతేజ, ఎంఈఓగా శివతేజ, డీఈఓగా దినేష్, కార్తీక్ కలెక్టర్‌గా శ్రావణి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్‌లు విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్‌లు విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయ బృందం గత నెల 28వ తేదీన నిర్వహించిన నేషనల్ సైన్స్‌డే సందర్భంగా క్విజ్ పోటీలకు ఇంగ్లీష్ స్పెల్లింగ్ టెస్టులలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఆపాఠశాల హెచ్ఎం విజయ్‌కుమార్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ



**బిజినేపల్లి, మార్చి 01 ప్రభాతవార్త:** గౌతపురం శ్రీ విజయలక్ష్మి నరసింహస్వామి ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ హరిబాలనంద దాసు వారి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా కొనసాగిస్తున్న అన్న ప్రసాద వితరణ శుక్రవారం కొనసాగింది. ప్రతిఏటా శివరాత్రి సందర్భంగా పాదయాత్రగా వెళ్లే శివస్వాములకు భక్తులకు పాలెం శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమం సేవా సమితి సభ్యులు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్యస్వామి, భీమమ్మ, శ్రీను, మైస మ్మ తదితర భక్తులు పాల్గొన్నారు. పాలెం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వాములకు సాయంత్రం వేళ అల్పాహారాన్ని సంఘం సభ్యులు అందిస్తున్నారు. కార్యక్రమంలో రజిత, లత, జ్యోతి, శ్రీదేవి, పరిమళ, లావణ్య సభ్యులు ఆనంద్‌శేఖర్, సంతోష్, బాలరాజు పాల్గొన్నారు.

## కొండ ప్రశాంత్‌రెడ్డికి ఘన సన్మానం

**దేవరకద్ర, మార్చి 01 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డిని శుక్రవారం ఘనంగా సన్మానించారు.



నియోజకవర్గంలోని ఆయా గ్రామాల లో జరిగిన శివ స్వాముల పడిపూజ కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి హాజరైన ప్రశాంత్‌రెడ్డిని శివ స్వాములు సన్మానించారు. ఈ సందర్భంగా పడిపూజ కార్యక్రమాలలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కెపిఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, అంజి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద చీఫ్ సూపరింటెండెంట్లు నిఘా ఉంచాలి

**అనుమానాస్పదంగా ఉంటే**
**వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**
**విద్యార్థి సరైన కారణం చూపించగలిగితే రెండు**
**మూడు నిమిషాలు ఆలస్యమైన అనుమతి ఇవ్వండి**
**ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై చీఫ్**
**సూపరింటెండెంట్లతో వెబెక్స్ సమావేశం**
**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మార్చి 01 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద చీఫ్ సూపరింటెండెంట్లు పకడ్బందీగా నిఘా ఉంచాలని, ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారాన్ని తెలియజేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ శుక్రవారం చీఫ్ సూపరింటెండెంట్లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లదే కీలక బాధ్యత అని ఆదేశించారు. పరీక్షల ప్రశ్నాపత్రాల్ని సమాధాన పత్రాల్ని చీఫ్ సూపరింటెండెంట్ సమక్షంలోనే తరలించాలని, అది కూడా క్లోజ్డ్ వాహనాల్లోనే తరలించాలని సూచించారు. ఇందుకోసం తహసీల్దార్లతో చీఫ్ సూపరింటెండెంట్లు సమన్వయం చేసుకోవాలని కోరారు. అదే విధంగా తహసీల్దార్లు తమ పరిధిలోని పరీక్ష కేంద్రాలను విజిట్ చేయాలని చెప్పారు. పరీక్ష కేంద్రానికి కనీసం వంద మీటర్ల దూరంలో పార్కింగ్ ఉండేలా చూడాలని సూచించారు. సెల్‌ఫోన్ తో మాత్రం ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఏ ఒక్కరూ పరీక్ష కేంద్రం లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని సూచించారు. ఒకవేళ ఎవరైనా తీసుకెళితే వారిపై కేసు నమోదు చేయాలని సూచించారు. పరీక్షల్లో కాపీయింగ్ కు ఎట్టిపరిస్థితుల్లోను ఆకాశం ఇవ్వరాదని పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులంతా నిర్దేశిత సమయం కంటే అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక రెండు మూడు నిమిషాలు ఆలస్యం అయినా కానీ విద్యార్థి సరైన కారణం చూపించగలిగితే అట్టి విద్యార్థికి పరీక్ష కేంద్రంలో అనుమతించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడురూమ్‌లు పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక..



డబల్ బెడ్ రూమ్ లో నిర్వహిస్తున్న ప్రజల యొక్క కష్టాలు వింటున్న సతీష్ యాదవ్

**వనపర్తి టౌన్, మార్చి 1, ప్రభాతవార్త :** పట్టణంలోని పీర్లగుట్టపై ప్రజల ఆర్తనాదాలు వినంది. గొంతు ఎండిపోతున్న ప్రజలకు నీరు తాపండి ప్రజాప్రతినిధులారా అధికారులారా ప్రజలు కట్టిన పన్ను పై జీతాలు తీసుకొని వారి సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారా వారికి సేవ చేయండని డబల్ బెడ్ రూమ్ లో నివసించే ప్రజలకు పలు కష్టాలు ఉన్నాయని వాటిని వెంటనే తీర్చాలని శుక్రవారం అఖిలపక్ష ఐక్యవేదిక వెళ్లి పరిశీలించి డిమాండ్ చేసింది. వనపర్తి లో నెలకొన్న సమస్యలపై అఖిలపక్ష ఐక్యవేదిక మోటార్ సైకిళ్ల పై తిరుగుతూ ప్రజలతో మమేకమై తెలుసుకొని బహిరంగ లేఖ రాస్తూ పత్రికా ముఖ్యంగా పాలకపక్షాలకు, ప్రజా ప్రతినిధులకు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కి పలు డిమాండ్లు చేయడం జరిగింది. శుక్రవారం స్థానికంగా ఉండే పలు పార్టీల నాయకులతో కలిసి మోటార్ సైకిళ్ల పై బయలుదేరి డబల్ బెడ్ రూమ్ ల సమస్యలపై తిరుగుతూ పీర్లగుట్ట ప్రజలు అఖిలపక్ష ఐక్యవేదికకు ఇచ్చిన దరఖాస్తు పై వెళ్లి చూడగా అక్కడ నీటి సమస్య కరెంటు సమస్య, శానిటరీ సమస్యలు రోడ్డు సమస్యలతో విలవిలలాడుతున్నారని వారి ఆర్తనాదాలు ఎవరికి వినిపించలేదని, రాజకీయాలు విడిచి పెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాలని, అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది, అక్కడి నుండి మున్సిపల్ కమిషనర్ తో అన్ని విషయాలు ఐక్యవేదిక నాయకులు, ప్రజలు అన్ని సమస్యలు వివరించి పురస్కారం దిశగా వారిని పీర్లగుట్టకు తీసుకువెళ్ళి మోటార్ సమస్య, మిగితా సమస్యలు వెంటనే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. సానుకూలంగా కమిషనర్ స్పందించారు. దీని పై కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే వెంటనే శాశ్వత పరిష్కారాల దిశగా అడుగులు వేయాలని కోరుతున్నాము, ఇందులో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, ఎస్‌సి మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, తెలుగు యువత అధ్యక్షులు కొత్త గొల్ల శంకర్, విష్ణు, ఎల్లయ్య మహారాజ్ ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు, చెన్న కేశవులు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, గంధం వంశీ బి.ఎస్.పి. నాయకులు, శివకుమార్ రేవల్లి రాములు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు:ఎస్సై లెనిన్



**ఉప్పునుంతల, మార్చి 01 ప్రభాతవార్త :** మండలంలోని దుందుభి వాగు నుంచి ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లు సమయపాలన పాటించాలని ఉప్పునుంతల ఎస్సై లెనిన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అనుమతి పొందిన ఇసుక ట్రాక్టర్లు వారికి సూచించి సమయాలలో రవాణా చేసుకోవాలని ఆయన సూచించారు. దీనికి విరుద్ధంగా రాత్రి వేళలో తెల్లవారుజామున ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల ట్రాలీలకు నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్నాయని తక్షణమే ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లు నంబర్ ప్లేట్లను అమర్చుకోవాలని ఆయన సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేసేనత కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమతిలేని ఇసుక ట్రాక్టర్లు ఇతర సమయాలలో అతివేగంతో వెళ్లడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, నంబర్ ప్లేట్ లేకుండా రాత్రి వేళలో ఇసుక రవాణా చేసే వారిపై మోటార్ వెహికల్ వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆయన చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లపై నిఘా పెంచామని పట్టుబడిన ట్రాక్టర్ డ్రైవర్‌లపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## మెన్స్‌డే పురస్కరించుకుని ప్రేమ్ టైలర్ మన్యం ఆధ్వర్యంలో లక్కీ డిప్పు



లక్కీ డిపోలో విజేతలను ప్రకటిస్తున్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి టౌన్ మార్చి 1 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణ కేంద్రంలోని శిరిడి సాయి కాంప్లెక్స్‌లో గల ప్రేమ్ డే పురస్కరించుకుని తేది 19 నవంబర్ 2023 సంవత్సరం నుండి తేదీ 29 ఫిబ్రవరి 2024 సంవత్సరం వరకు లీపు సంవత్సరం సందర్భంగా కేకులు ఆధ్వర్యంలో లక్కీ డిప్ ద్వారా గెలుపొందిన ముగ్గిరి విజేతలకు హిందువులకు తిరుపతి, ముస్లింలకు అజ్మీర్ క్రిస్టియన్లకు గోవా యాత్రలకు హిందువులకు తిరుపతి, ముస్లింలకు అజ్మీర్ క్రిస్టియన్లకు గోవా యాత్రలకు వెళ్లేందుకు ఈ లక్కీ డిప్ ద్వారా ఏర్పాటు చేశారు. సమాజ సేవలో తన వంతుగా వతావరణ కాలుష్య నివారణలో భాగంగా ప్లాస్టిక్ బ్యాగులను వాడకుండా తన సొంత ఖర్చులతో కాటన్ బ్యాగులను తయారు చేసి ప్రజలను పంచడమే కాక ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదంలో భాగంగా తలకు హెల్మెట్లను ధరించాలని కొన్ని కకార్యక్రమాల ద్వారా హెల్మెట్లను ప్రధానం చేస్తూ ఉంటాడు ఇందులో భాగంగా తేదీ 29 ఫిబ్రవరి 2024 గురువారం సాయంత్రం ప్రేమ్ టైలర్ ప్రొపెరైటర్ నానమోని మన్యం ఆధ్వరనయంలో ముఖ్య అతిథులుగా ఆహ్వానితులైన కాంగ్రెస్ పార్టీకి చెందిన వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా లక్కీ డిప్పులు తీయగా 1.కె గోపాల్ తిరుమలాపురం, 2.సి మన్యం నవదిమల్ల గడ్డ 3.పి. రాఘవేంద్ర రాజనగరం ముగ్గురిని విజేతలను తిరుపతి తిరుమల కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం యాత్రకు పంపించడం జరుగుతుందని ప్రేమ్ టైలర్ నానమోని మన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సి కురుమయ్య, ఏసుప్రభు, బ్రహ్మాజీ, ఎండి నయుం, ఎస్. రమేష్, శ్రీనివాస్ రెడ్డి కొత్తకోట, రమేష్ రెడ్డి, రాఘవేంధర్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అధునాతనమైన సౌకర్యాలతో నేటినుంచి బ్యాంక్ సేవలు



ఉప్పునుంతల సహకార బ్యాంకు నూతన భవనంలో సేవలు ప్రారంభిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, మార్చి 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం శుక్రవారం సేవలు ప్రారంభించారు. నాబార్డు, పిఏసిఎస్ వారు సంయుక్తంగా కోటి 80 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనం, నూతన అధునాతనమైన సౌకర్యాలతో రైతులకు అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు ఆధ్వర్యంల పాలకవర్గం సమక్షంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. శనివారం నుంచి సహకార బ్యాంకు సేవలు నూతన భవనం నుంచి కొనసాగుతాయని డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు ఆధ్వర్యంలో పాలక వర్గం సమక్షంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. శనివారం నుంచి సహకార బ్యాంకు సేవలు నూతన భవనం నుంచి కొనసాగుతాయని డిసిసిబి డైరెక్టర్, పాలకవర్గం పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో ఛైర్మన్ సత్తుభూపాల్‌రావు, జిల్లా సహకార అధికారి రఘునాథ్‌రావు, జిల్లా సహకార కార్యాలయం సూపరింటెండెంట్ మధురావు, సీనియర్ ఇన్స్‌పెక్టర్ నారాయణరెడ్డి, సంఘం సీఈఓలు కొత్త రవిందర్‌రావు, సంఘ సిఈఓలు జిల్లా అధ్యక్షుడు, కొండనాగుల సీఈఓ రాజవర్ధన్‌రెడ్డి, పాలకవర్గం గంట కుర్మయ్య, మాజీ అధ్యక్షులు మద్దు నరెందర్‌రెడ్డి, సూరం నారాయణ్‌రెడ్డి, ఆలూరి శ్రీనివాసులు, మాచర్లసాయిబాబు, కట్రావత్ గేమ, మర్యాద కల్పన, కృష్ణయ్య, కోట్ల వెంకటయ్య, బోడలింగమయ్య, కదారి వెంకటమ్మ, కొత్త రవింద్రరావు సంఘ సిబ్బంది మల్లయ్యగౌడ్, శంకర్, శేఖర్‌రెడ్డి, రజిత, శోభ, వెంకటరమణ, కాశన్న, రాములు, చున్ను, మల్లయ్య పాల్గొన్నారు.

## డా. మల్లురవిని ఎంపి అభ్యర్థిగా ప్రకటించాలి..



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొల్గర మహెందర్

**బిజినేపల్లి, మార్చి 01 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ సిద్ధాంతాలే శిరోధార్యంగా సమాజం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి కుల మతం భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ సామాజిక ఆర్థికంగా ఎందాలని కోరుకున్న ఆదర్శప్రాయుడు డా. మల్లురవి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొల్గర మహెందర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ రామచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ రామచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఈ నియోజకవర్గం పట్ల సుదీర్ఘ అనుభవం ఉన్నటువంటి డా. మల్లురవిని ఎంపి అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జెండా, ఎజెండా ఇవ్వకుండా కేవలం టికెట్టు కేటాయిస్తే బి ఫామ్ ఇచ్చినట్లయితే అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తా మని ధీమా వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కార్యకర్తలందరూ డా. మల్లురవి వెంటే ఉన్నారని చెప్పారు. ఈ ప్రాంతానికి సుపరిచితులైన సుశక్తులైన నాయకుడు మల్లురవి అని వెనుకబడ్డ ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మల్లు రవితోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా అయిన ఈ ప్రాంతం నుంచి డా. మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధి రుణం తీర్చుకుందామని చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్, కత్తె ఈశ్వర్, మాజీ ఎంపిపి పుట్టపాక లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాడూరులో గాలికుంట నివారణ టీకాలు



**ఉప్పునుంతల, మార్చి 01 ప్రభాతవార్త :** మండలంలో తాడూరు గ్రామంలో పశు సంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో భాగంగా శుక్రవారం పాడి పశువులకు గాలికుంట నివారణ టీకాలు 202 పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి డా. నరెందర్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా. నరెందర్‌తో పాటు సిబ్బంది కమల పాల్గొన్నారు. నేడు శనివారం మండలంలోని వెల్టూరులో గాలికుంట నివారణ టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డా. నరెందర్ తెలిపారు.

## అయోధ్యకు తరలిన రామ భక్తులు..



**వెల్దండ, మార్చి01 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు రాచూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు, రామ భక్తులు జడ్చర్ల రైల్వే స్టేషన్ నుంచి అయోధ్యకు తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిని చిత్తరంజన్‌దాస్, శేఖర్‌రెడ్డిలు శాలువాలతో సన్మానించి అయోధ్యకు పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం నుంచి గతంలోనే ఎంతో మంది వెళ్లారని, రెండోసారి ఈ దఫా వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. తరలివెళ్తున్న వారిలో పాండురంగాచారి, గణేష్, శివశంకర్, శ్రీను, ఆనంద్, శివతో పాటు తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం..



**వెల్దండ, మార్చి01 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సేవాదల్ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్‌లు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో విడతల వారిగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రషీద్, సమీర్ అహ్మెద్ షేక్, నిరంజన్, ప్రభాకర్, ఆనంద్, శ్రీను, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## కూలీలకు సకాలంలో డబ్బులు అందిస్తాం...



**వెల్దండ, మార్చి01 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గత 2నెలల నుంచి కూలీడబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపీడీఓ సత్యపాల రెడ్డి దృష్టికి శుక్రవారం తీసుకొచ్చారు. విషయం తెలుసుకొని పెద్దాపూర్ గ్రామంలోని పోస్టాఫీస్‌ను సందర్శించి ఉపాధి కూలీలకు డబ్బులు ఎందుకు అందడం లేదని ప్రశ్నించడంతో పోస్ట్ మాస్టర్ కొత్త యాప్ రావడం వల్ల కూలీలకు సకాలంలో డబ్బులు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించి సకాలంలో డబ్బులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎపీఓ ఈశ్వర్‌జీ, దేవేందర్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి



**అలంపూర్ మార్చి 1 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు గాంధీ భవన్‌లో జరిగిన సంఘ టనలో ప్రాణాలు కోల్పోయిన మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిదని ఎమ్మార్పీఎస్ తాలూకా కన్వీనర్ జయరాజ్ మాదిగ అన్నారు. మార్చి 1న అమరుల త్యాగాలను స్మరించుకుంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాన్యశ్రీ మంద కృష్ణ నేతృత్వంలో ఎస్సి వర్గికరణ కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జల్లాపురం శ్రీను, నరేశ్, పురుషోత్తం, కురుమన్న, అశోక్, శివరాం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ధైర్యం పెంచడానికి టెలీమానస్

**టోల్ ఫ్రీ 14416పై పరీక్షా కేంద్రాల్లో విస్తృత ప్రచారం: డిఐఈఓ శ్రీధర్ సుమన్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 01 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్లం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. చీఫ్ సెక్రెటరీ ఆదేశానుసారం అన్ని పరీక్షా కేంద్రాల్లో టెలి మానస్ టోల్ ఫ్రీ సేవల గురించి బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. విద్యార్థుల్లో పరీక్షల సమయంలో ఉండే భయం, ఆందోళనలను తొలగించడానికి టోల్‌ఫ్రీ సంఖ్యకు ఫోన్‌చేసి సైకాలజిస్టులచే తగు సలహాలు, సూచనలు పొందాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు విద్యార్థులు అధైర్యపడకుండా నిర్భయంగా పరీక్షల్లో తమ ప్రతిభను కనబర్చాలని తెలిపారు. మూడోరోజు 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్షకు గాను మొత్తం 11426 మంది విద్యార్థులకు గాను 11026 మంది హాజరయ్యారు. 400ల మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైన వారిలో మొత్తం ప్రథమ సంవత్సరం 9085 జనరల్, 1941 ఒకేషనల్ విద్యార్థులున్నారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిపరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు కోసం ఏర్పాటు చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సిఎస్, డిపార్టుమెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవిందర్ తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్తిపన్నుపై రాయితీ సద్వినియోగం చేసుకోవాలి..

**మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**



**మహబూబ్‌నగర్, మార్చి 01 ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆస్తిపన్ను రాయితీని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ సూచించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తి పన్నుపై ప్రభుత్వం 90శాతం రాయితీ అందజేస్తుందని తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో 2023,24 సంబంధించి భారీ మొత్తంలో పన్నులు పెండింగ్ ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటి పన్నుపై ప్రభుత్వం పెద్ద మనసుతో వస్తున్న 90 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. 6 గ్యారంటీలను తప్పక అమలు చేస్తుందని, ఇప్పటికే నాలుగు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు.

## ఇరుముడితో మార్మోగిన శివ నామస్మరణ..

**పాదయాత్రగా బయలుదేరిన శివస్వాములు**



**బిజినేపల్లి, మార్చి 01 ప్రభాతవార్త:** శివమాల ధరించిన స్వాములు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. శివమాల ధరించిన స్వాములు ఇరు ముడి కార్యక్రమంలో శివనామ స్మరణ మధ్య ఇరుముడి కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి భీముడు ఆధ్వర్యంలో శివనామస్మరణ మధ్య స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాములు శివమల్లేష్, రామకృష్ణ, శ్రీను, రవి, శ్రీశైలం, పరశురాములు నాని ఇరుముడి అనంతరం శ్రీశైల క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. దారి పొడవునా మహిళలు గ్రామస్తులు మంగళహారతులతో భజన కీర్తనలతో గ్రామ పొలిమేర దాకా స్వాములను భక్తిభావం మధ్య పంపించారు. కార్యక్రమంలో శివస్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణానికి రెండు చుక్కలు..

**ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రాహుల్**



**చిన్నచింతకుంట,మార్చి 01 ప్రభాతవార్త:** నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు రాహుల్ కోరారు. శుక్రవారం మండల కేంద్రం లో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానా నుండి గ్రామ పురవీధు లగుండా వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. రెండు పోలియో చుక్కలు వేయడంతో అంగ వైకల్యాన్ని దూరం చేయొచ్చని తెలిపారు. పుట్టిన పాప నుంచి 5 సంవత్సరా ల్లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఈ ర్యాలీలో ఎంపిహెచ్ఓ విజయేందర్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ వెంకటేశ్వరమ్మ, వైద్య సిబ్బంది సలోమి, కృష్ణయ్య, జగదీ శ్వరి, ఎల్‌డిసి శ్రీనివాస్, అంగన్‌వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**రాజాపూర్,మార్చి 01 ప్రభాతవార్త:**రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అంగన్‌వాడి సూపర్‌వైజర్ జ్యోతి, నాగేంద్రమ్మ, గీత, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సమాజంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైందని మహిళలు లేకుంటే మానవజాతి మనుగడ లేదంటూ మహిళా చట్టాలు, లింగ వివక్షత, పిల్లల చదువుతోపాటు వారి సంస్కారం, బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, పిల్లలకు అందించే ఆహారం, పిల్లలకు సమాజంలో ఎక్కడైనా ఎలాంటి ఇబ్బందులు కలిగిన ప్రభుత్వం నిర్ణయించిన హెల్ప్‌లైన్ నంబర్స్ గురించి చెబుతూ బాలికలు తమను తాము ఎలా రక్షించుకోవాలో క్లుప్తంగా మహిళలకు వారు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు రామనర్సమ్మ, రవికుమారి, గౌసియాబేగం, శాంతమ్మ, స్వప్న వివిధ అంగన్‌వాడి సెంటర్ల ఆయమ్మలు, మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 16న జాతీయ లోక్ అదాలత్ ఎంఆర్ సునీత

**వనపర్తి టౌన్ మార్చి 1 ప్రభాతవార్త:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వనపర్తి, ఆధ్వర్యంలో ప్రధాన న్యాయమూర్తి, న్యాయవాదులతో జాతీయ లోక్ అదాలత్ గురించి శుక్రవారం నాడు సమావేశం జరిగింది. కోర్టులో పెండింగులో ఉన్న సివిల్ కేసులు, పిటిషన్ కేసులు, చెక్ బోన్స్, బ్యాంకులకు సంబంధించిన కేసులు పరిష్కారం చేయాలని యంఆర్ సునీత జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి తెలిపారు. అదే విధంగా ఆత్మకూరు, వనపర్తి న్యాయస్థానాలతో ఉన్న కేసులు రాజామార్గం ద్వారా పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా వర్చ్యువల్ సమావేశంలో ప్రమాదాలకు సంబంధించిన ఇన్సూరెన్సు కంపెనీ సంబంధించిన వివిధ మేనేజర్లు, న్యాయవాదులతో ప్రతివాదులకు సంబంధించిన వారితో యంఆర్ సునీత మాట్లాడారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి ఒకరికి తీవ్ర గాయాలు

**జల్లాఘనపురం మార్చి 1 ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో వ్యక్తి చెంది ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది కొత్తపల్లి గ్రామస్తుల కథనం ప్రకారం తండాకు చెందిన సేవియా నాయక్ వ్యవసాయ బోరు కాలిపోయింది పెద్దమందడి మండలం వీరయ్య పల్లికి చెందిన మెకానికులు రహీం మల్లేశులను పిలిపించాడు బోరుబావి నుండి విద్యుత్ మోటర్ ను పైకి తీస్తుండగా పైన విద్యుత్ వైర్లకు పైపు తగలడంతో మెకానిక్లు ఇద్దరు షాక్కు గురయ్యారు ఇద్దరీని వనపర్తి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రహీం 45 మృతి చెందాడని మల్లేష్‌కు చికిత్స అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడి భార్య నసీమా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి కుమారుడు ఉన్నారు.

## మందుల దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**డ్రగ్ ఇన్స్పెక్టర్ రశ్మిని ఆదేశించిన ఎమ్మెల్యే**

**వనపర్తి ప్రతినిధి మార్చి 1 ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని డ్రగ్స్,కాస్మోటిక్ కేంద్రాలపై ప్రత్యేకించి దృష్టి సారించి నియమ నిబంధనల అమలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వనపర్తి డ్రగ్ ఇన్స్పెక్టర్ రశ్మిని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశించారు. శుక్రవారం డ్రగ్ ఇన్స్పెక్టర్ రశ్మి ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని మందుల దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించి అందులో విక్రయించే మందుల తేదీలను వాటి రికార్డులను పక్కాగా అమలయ్యేలా చూడాలని అనుమతులేని మందుల దుకాణాలను గుర్తించాలని పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివలింగ ప్రతిష్టాపన

**హాజరైన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**



**మహ్మదాబాద్,మార్చి 01 ప్రభాతవార్త:** మండల పరిధిలో నంచర్ల గ్రామంలో శివలింగ ప్రతిష్టాపన మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ అలంపల్లి పీఠాధిపతి చిన్న బసవ ప్రభుస్వాములు వారి ఆధ్వర్యంలో లింగ ప్రతిష్టాపన నిర్వహించారు. అనంతరం ఆయన భక్తి ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, కెఎం నారాయణ, అనంతయ్యగుప్తా, ఆయా గ్రామాల శివభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : సీఎస్ శాంతికుమారి



**గద్వాల ప్రతినిధి మార్చి1 ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో పగడ్బందీగా ఇంటర్మీడియట్, పదవతరగతి వార్షిక పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్సులో రాష్ట్ర సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10 వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీని కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సు అనంతరం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఇంటర్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరు కూడా సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని అన్నారు. కట్టుదిట్టుగా సజావుగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్ష నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉసిని వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సిఈఓ కాంతమ్మ, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉదయ్‌రాజ్, డివిజన్ పంచాయితీ అధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సరస్వతి దేవీ విగ్రహావిష్కరణ...



విగ్రహావిష్కరణలో పాల్గొన్న
జూలూరి రమేష్‌బాబుతో పాటు పలువురు నాయకులు

**కల్వకుర్తి, మార్చి 01 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి దేవీ విగ్రహాన్ని కల్వకుర్తి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సరస్వతి దేవీ విగ్రహాన్ని శుక్రవారం గోపాల్‌చారి పౌరోహిత్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవీక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, ఉమ్మడి జిల్లా విభాగ్ అధ్యక్షులు శ్రీనివాసయ్య, జిల్లా అధ్యక్షులు శివశంకర్, శిశు మందిర్ కమిటీ సభ్యులు డాక్టర్ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. శిశు మందిర్ పాఠశాలలో విద్యా సంప్రదాయం, క్రమశిక్షణ, సనాతన ధర్మం, మహనీయుల చరిత్ర, దైవభక్తి, బంధాలు బంధుత్వాల గురించి నేర్ప డం జరుగుతుందన్నారు. విగ్రహావిష్కరణకు హజరైన దాతలను సన్మానించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అంతర్జాతీయ అదనపు కోశాధికారి కల్వ హరికృష్ణ, కోఆర్డినేటర్ రమేష్‌బాబు, కల్వ మనోహర్, చిగుళ్లపల్లి శ్రీధర్, కొండూర్ కృష్ణయ్య, వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్, వనితాక్లబ్ అధ్యక్షురాలు చిదిరె శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి ధనలక్ష్మి, రీజియన్ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా నాయకులు శంకర్, శిశు మందిర్ కమిటీసభ్యులు లక్ష్మారెడి , మురళీధర్‌రెడ్డి, శ్రీధర్, పాఠశాల ప్రధాన అచార్యులు పాండు రాఘవేందర్, సభద్రి నరసింహ తదితరులు ఉన్నారు.

## యువతకు పార్లమెంట్‌పై అవగాహన...

**-హజరైన కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు -స్వామి వివేకానంద సేవాబృందం ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ కార్యక్రమం**



డీఎస్పీ చేతుల మీదుగా
బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

**కల్వకుర్తి, మార్చి 01 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు హజరై మాట్లాడారు. యువత ఓటు వలన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అని స్వామి వివేకానంద వంటి మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పార్లమెంట్ విధానంపై కార్యక్రమాలు చేపట్టడం యువతకు ఎంతో ఉపయోగమని, కేంద్రం ద్వారా అనేక పథకాలు ప్రజల్లో తీసుకెళ్లడం చదువుకున్న యువత వల్లనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వారా పార్లమెంట్ విధానంపై మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులే ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ఎంపీలుగా వ్యవహరించారు. విద్యార్థులు వివిధ రకాల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.మాక్ పార్లమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డీఎస్పీ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి కోటనాయక్, కళాశాల ప్రిన్సిపాల్ శర్వాని, స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షులు శివకుమార్, సభ్యులు చింటూ, అధ్యాపకులు సైదులు, శ్రీను, తదితరులు ఉన్నారు.

**చదువుల తల్లి ఎన్.శ్వేత ఒకేసారి మూడు**

## ప్రభుత్వ ఉద్యోగాలు టీజీటీ, పీజీటీ, జేఎల్ సొంతం



మూడు ఉద్యోగాలు సాధించిన శ్వేత

**గద్వాల్‌ప్రతినిధి మార్చి 1 ప్రభాతవార్త:** ఒకవైపు చదువుకోవాలనే పట్టుదల ఉద్యోగం సాధించాలనే తపన, మరో వైపు ఆడపిల్లలకు చదువు లు వద్దనే ఆరోపణలకు ఎక్కడా కూడా కుంగిపోలేదు. తల్లిదండ్రుల కలను సాకారం చేయాలనే సంకల్పం దాని కోసం మూడేళ్లు నిర్విరామంగా కష్టపడి ఒకటికాదు, రెండు కాదు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించింది.కృషి,పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తున్న శ్వేత నాయుడు ప్రభుత్వ కొలువు సాధించాలంటే కృషి పట్టుదల 24 గంటలు అదే ధ్యాసలో చదివితే గాని సాధించలేని పరిస్థితి మనకు నిరంతరం కనిపిస్తుంది. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల జల్లపురం గ్రామానికి చెందిన ఎన్.శ్వేత నాయుడు ఒకేసారి ఉద్యోగాలను సాధించింది. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వ ఉద్యోగం సాధించినట్లు ఆమె దిశతో తెలిపింది. మా నమ్మకాన్ని నిజం చేస్తూ ఆమె సాధించిన విజయాలు మిమ్మల్ని గర్వించేలా చేస్తున్నాయని తల్లిదండ్రులు యన్.సరస్వతి ఎన్.నరసప్ప నాయుడు అన్నారు. ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుతున్నప్పుడు తన కూతురుకు వివాహం చేశామని ఎన్.శ్వేత భర్త బి.శివకుమార్ సహకరించడంతో చదువుకుని ఉద్యోగాలు సాధించినట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు.ఆడపిల్లలకు చదువులు వద్దనే చాలామంది ఉద్యోగాలను సాధించింది.ఎన్.శ్వేత తల్లిదండ్రులు యన్.సరస్వతి,ఎన్.నరసప్ప నాయుడు అన్నారు.ఉద్యోగంసాధించాలని కష్టపడిచదువుతున్నప్పుడు కూతురుకు వివాహం చేశామని ఎన్.శ్వేత భర్త శివకుమార్ సహకరించడంతో చదువుకుని ఉద్యోగాలు సాధించినట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఆడపిల్లలకు చదువులు వద్దనే చాలా మంది విమర్శించారని,వారందరి ముందే శభాష్ అనేవిధంగా బాగాచదువుకుని ఒకేసారిమూడుఉద్యోగాల్లో అర్హతసాధించిందని వారి పెద్దనాన్న పెద్దనరసప్ప నాయుడు అన్నారు. చిన్నప్పటి నుంచే చదువుకోలేని సంకల్పం ఉండడంతోనే శ్వేత ప్రభుత్వ కొలువులను సాధించింది. విమర్శకులు చేసిన వారే ఇవాళ శభాష్ అంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం మూడేళ్లు కష్టపడినట్లు తెలిపింది.

## ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి: పియు విసి ప్రొ॥ లక్ష్మికాంత్ రాథోడ్



మాట్లాడుతున్న విసి లక్ష్మికాంత్ రాథోడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 01 ప్రభాతవార్త:** యువత అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పాలమూరు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్ అన్నారు. పాలమూరు యూనివర్సిటీలో లైబ్రరీ ఆడిటోరియంలో స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై నిర్వహించిన అవగాహన సదస్సులో వీసి మాట్లాడారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని, ఈ పోటీ ప్రపంచంలో ప్రతిపక్షణం ముఖ్యమైనదని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. స్టడీ సర్కిల్ ద్వారా ఎంతోమంది మంచి ఉద్యోగాలు సాధించారని పోటీ పరీక్షలకు అనుగుణంగా విలువైన పుస్తకాలు తెప్పిస్తున్నామన్నారు. ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడిందని, అందుకు తగ్గట్లు కోచింగ్ ఇప్పిస్తామన్నారు. విద్యార్థి దశలో కష్టపడి చదివితే, జీవితాంతం సంతోషంగా ఉంటారని, ఒక్క ఓటమికే క్రుంగిపోరాదని, నేటి ఓటమి, రేపటి గెలుపుకు నాంది అని అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ డా. చంద్రకిరణ్, ఐక్యూఎసి డైరెక్టర్ డా. కిశోర్, పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజ్‌కుమార్, కన్వీనర్ డా. భూమయ్య, కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా. బషీర్ అహ్మద్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. అర్జున్‌కుమార్, అధ్యాపకులు డా. రవికుమార్, గౌస్ మొయిద్దీన్, డా. ఈశ్వర్, గాలెన్న, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, స్టడీ సర్కిల్ అధ్యాపకులు జాన్సన్, రవికుమార్, మధు, రవిందర్‌గౌడ్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పాల్గొన్న విద్యార్థులు

## ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ విభజించాలి..

**వనపర్తి టౌన్ మార్చి 1 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని అంబేద్కర్ చౌక్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వనపర్తి జిల్లా కమీటి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు నివాళులర్పించాలని ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు,కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అధ్యక్షతనలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్ నాయకులు జోహార్ మాదిగ అమరవీరులకు ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ కోసం తన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించి మాదిగ అమరవీరులకు ఘన నివాళులు తెలుపుతామని అన్నారు. మాదిగ అమరవీరుల ఆశయ సాధన కోసం జాతి యావత్తు పునరంకితమై ముందుకు సాగాలని అన్నారు. వీరులకు ఏనాడు మరణం ఉండదని,చరిత్రలో చిరస్మణీయులుగా చిరకాల కీర్తించబడుతారని అన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమం ముందుకు సాగుతుందనీ అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరిగితే సామాజిక న్యాయం జరుగుతుంది ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం వనపర్తి జిల్లా అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ సంఘీభావం నివాళులు అర్పించారు సామాజిక ఉద్యమ నమస్కారాలతో ఈ కార్యక్రమంలో, గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయ కర్త, గంధం నాగరాజు మాదిగ,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమీటి మాటర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రేసులో కేవీఎన్...

మొదటి పేజీ తరువాయి భాగం..

కోరుతున్నారు. సొంత గ్రామమైన కేవీఎన్‌కు తన కంటే రాజకీయాల్లో సీనియర్ అయిన కాలం కలిసి రాక ఇంత వరు సముచిత స్థానం దక్కలేదు. సీఎం రేవంత్‌రెడ్డి మదిలో కూడా కేవీఎన్‌రెడ్డికి సముచిత ప్రాధాన్యత కల్పించాలని ఆలోచన ఉన్నట్లు సమాచారం. కేవీఎన్‌కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న సంబంధాలు, రాజకీయ అనుభవం, ప్రజలతో ప్రజా సంఘాల్లో కేవీఎన్‌కు కలిసొచ్చే అంశాలు. ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీగా కేవీఎన్‌ను సీఎం నియమించేందుకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లా వలస జిల్లా నుంచి సస్యశ్యామలం చేయుటకు సీఎం కృతనిశ్చయ్యంతో ఉన్నారని, ప్రాజెక్టులపై పోరాడిన కేవీఎన్‌ను ఎమ్మెల్సీగా చేసి ఎత్తిపోతలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి ప్రాజెక్టులు, ఎత్తిపోతలపై అవగాహన కలిగిన కేవీఎన్‌కు అప్పగించే అవకాశం ఉందని, సీఎం సొంత జిల్లాను దత్తత తీసుకొని ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయాలని, రాజకీయాలకు అతీతంగా రైతులు, ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు ఆశిస్తున్నారు.

## పేకాట రాయిడ్లను అరెస్ట్ చేసిన పోలీసులు

**వనపర్తిటౌన్ మార్చి1 ప్రభాతవార్త:**వనపర్తి పట్టణంలో రాంనగర్ కాలనీలో ఓఇంట్లో పేకాట ఆడుతుండగా 9మందిని పట్టుకున్నారు. పోలీసులు వారి వివరాలు ప్రకారం,చల్లా చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్‌గౌడ్,వరప్రసాద్ గౌడ్,మన్యం,విజయ్, శ్రీను,రాములు,రఘు,అయోధ్య రాముడు ఉన్నారు. వీరిలో ఒకరు ఏఆర్ కానిస్టేబుల్ 27707,రూపాయల నగదు,9సెల్ ఫోన్లు,4ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు.

## కౌంటింగ్ కేంద్రం సందర్శన..



**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 01 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ శుక్రవారం సందర్శించారు. కౌంటింగ్‌కు సంబంధించిన కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూం మ్యాప్‌లు రూపొందించాలని సర్వే ల్యాండ్ రికార్డు అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు ఎస్పీ రాములు, జడ్పీ సీఈఓ రాఘవేంద్రరావు, ఆర్డీఓ నవీన్, అర్బన్ తహసిల్దార్, సర్వే ల్యాండ్ రికార్డ్సు అధికారులు ఉన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్..!!

**భూత్పూర్,మార్చి1,ప్రభాతవార్త:**భూత్పూర్ పట్టణంలోని పదో వార్డుకు చెందిన శివరాజ్ లింగాయత్ మనవరాలు గృహిత సాయి జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం జరిగాయి. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు మాజీ సర్పంచి సత్తూర్ నారాయణగౌడ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి పార్టీ నాయకులు పులగుర్ల మల్లేష్,చీపుర్ల తిరుపతయ్య తదితరులు హాజరై చిన్నారి గృహిత సాయిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం**

## ఇండ్లు లేని పేదలకు పట్టాలు ఇవ్వాలి



**అమరచింత మార్చి 1 ప్రభాతవార్త:** ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి ప్రభుత్వాన్ని చేశారు. శుక్రవారం అమరచింత పట్టణంలోని దుంపాయకుంటలో గుడిసెలు వేసుకున్న లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలు దుంపాయికుంటలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని 18 నెలలు గడుస్తున్న పేదలకు పట్టాలతో పాటు స్థలాలు చూపడం లేదని తక్షణమే అధికారులు గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారి డిమాండు చేశారు. గత ప్రభుత్వం పేదలకు స్థలాలు ఇస్తామని పేదలకు చెప్పిన గతప్రభుత్వం ఇచ్చినహామిని అమలు చేయలేదని వారన్నారు. ఇప్పటికైనా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇల్లు లేని పేదలకు పట్టాలతో పాటు స్థలాలు చూపాలని ఇంటి నిర్మాణానికి ఐదులక్షలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బి.వెంకటేశ్, అజయ్, బుచ్చన్న, అనంతమ్మ, వీరితో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

**రామమందిరం ప్రయాణాన్ని**

## ప్రారంభించిన శ్రీకాంత్‌రెడ్డి



**దేవరకద్ర,మార్చి 01 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం అయోధ్యకు వెళ్లే రా మ మందిరం భక్తుల ప్రయాణాన్ని బిజెపి దేవరకద్ర నియోజక వర్గ ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ప్రతిఒక్కరిని అభినందించారు.దేవరకద్ర నియోజకవ ర్గంలోని మండలాలకు చెందిన చాలామంది భక్తులు అయోధ్య కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కెపిఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, అంజి, మణిదీప్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

**15వ రోజుకు చేరిన**

## ముంపు గ్రామ బాధితుల దీక్ష

**రేవల్లి, మార్చి 1 ప్రభాతవార్త :** రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామం శ్రీ వీరంజనేయ ప్రాజెక్టు ముంపుకు గురయింది.పరిహారం డబ్బులు రాక గత కొన్ని రోజుల నుండి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు శుక్రవారం అర్ధనగ్నంగా దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు 36 నెలల నుండి తిరుగుతున్న మాకు పునరావసం డబ్బులు కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. ఈ దీక్షలో సుకుమార్ రెడ్డికు గ్రాయ మహిళలు మద్దతు తెలిపారు. ఈ విషయంపై రోజుల గడుస్తున్న ఈ సమస్య పరిష్కరించడానికి ఎవరు ముందుకు రాకపోవడం లేదని తెలిపారు.